
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 30 మార్చి 2024 10 పేజీలు




# పల్లెల్లో పడకేసిన "ప్రత్యేక" పాలన



- పారిశుధ్యం లోపించి ప్రజల అవస్థలు
- చాపకింద నీరులా వ్యాపిస్తున్న డెంగ్యూ,విష జ్వరాలు
- పల్లెల్లో కానరాని ప్రత్యేకాధికారులు





**సూర్య, రాయికల్**

పల్లెల్లో సర్పంచుల పదవీకాలం ముగిసి ప్రత్యేకాధికారుల పాలన ప్రారంభమై రెండు మాసాలు కావస్తున్న పల్లెల్లో ప్రత్యేక అధికారుల పాలన కనిపించడం లేదు.దీంతో పల్లెల్లో పచ్చదనం,పరిశుభ్రత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయింది. పల్లెల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టక పోవడంతో మురికి కాలువల చెత్తాచెదారం నిండిపోయి డెంగ్యూ,మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు చాప కింద నీరుల వ్యాపిస్తూ,ప్రజలు ఆస్పత్రుల పాలు అవుతున్నారు. గ్రామాల్లో ఉన్న కార్యదర్శులు నామమాత్రం పనులు చేస్తూ తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో పల్లెల్లో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రాయికల్ మండలంలో 32 గ్రామాలు (మిగతా 2లో)

## పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి

**– జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**– పటిష్టమైన ప్రణాళికతో రానున్న లోక్ సభ ఎన్నికల నిర్వహణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

నేర విచారణ మరింత సమర్ధవంతంగా చేయడంతో పాటు కేసులను సత్వరం పరిష్కరించే విధంగా పోలీస్ అధికారులంతా సమర్ధవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా నేర విచారణ మరింత సమర్ధవంతంగా, అన్ని స్థాయిలలో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తూ (మిగతా 2లో)



## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపీ బండి సంజయ్ బహిరంగ లేఖ**

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల నేత కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని, అదేవిధంగా విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖలో కోరారు.సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభంతో గత 4 నెలలుగా యజమానులు, పవర్ లూమ్ అనుబంధ రంగాల నేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన పాత బకాయిలు 270 కోట్ల రూపాయలు (మిగతా 2లో)



## వీడని కళాశాల విద్యార్థి మృతి మిస్టరీ

- ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు
- మృతికి యాజమాన్యం కారణమంటున్న విద్యార్థి సంఘాలు
- కళాశాలపై దుష్ప్రచారం చేస్తున్నారంటున్న విద్యార్థులు
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**సూర్య తిమ్మాపూర్ / కరీంనగర్ ప్రతినిధి**

తిమ్మాపూర్ మండలం జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న అభిలాష్ అనే విద్యార్థి ఈనెల 1వ తేదీ రోజున కళాశాల నుండి బయటకు వెళ్లగా గత రెండు రోజుల క్రితం మహా త్మానగర్ గ్రామ శివారులో గల వ్యవ సాయ బావిలో శవమై తేలిన విషయం తెలిసిందే.. మృతదేహం చాలా రోజులు భావిలో ఉన్నందున దాదాపు గుర్తు పట్టలేని స్థితిలో ఉండడం.. మృతుని తల లభించకపోవడం (మిగతా 2లో)




# ఎల్ఎండి నుండి సాగునీరును ఏప్రిల్ 15 వరకు విడుదల చేయాలి

**- కన్నీళ్లు పెడుతున్న రైతన్న- బిఆర్ఎస్ నేత, సింగిల్ విండో చైర్మన్ కొండాల్ రెడ్డి**

**సూర్య, హుజూరాబాద్:**

హుజురాబాద్ నియోజకవర్గంలోని రైతుల సాగునీటి అవసరాల కోసం ఏప్రిల్15 వరకు ఎల్ఎండి నుండి సాగునీరు విడుదల చేయాలని బిఆర్ఎస్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రైతులకు కావలసిన సాగునీటి అవసరాలు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులకు పట్టడం లేదని అన్నారు. ఈ ప్రాంత రైతులకు ఏప్రిల్ 15 వరకు నీటిని ఎల్ఎండి ద్వారా విడుదల చేయాలని అన్నారు. సాగునీటి అవసరాలకు రాష్ట్ర ప్రభుత్వం నీటి విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఆయకట్టు ప్రాంతంలోని రైతులకు కూడా పంటకు సరిపోయే నీళ్లు ఇచ్చే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. ఈ నెల 20 వరకు మాత్రమే ఆయకట్టు రైతులకు నీరు అందించారని, తర్వాత నీరు ఇవ్వడం జరగదని అధికారులు చెబుతున్నారని అన్నారు. పొట్ట దశలో ఉన్న వరిని ఆదుకోవాలంటే మరో రెండు సార్లు వరికి తడి అవసరమని ఆయన అన్నారు. ప్రభుత్వం మాత్రం హుజురాబాద్ ప్రాంత రైతులకు నీరు ఇవ్వకుండా ఖమ్మం, వరంగల్ జిల్లాలకు నీరు తరలించక పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అన్ని ప్రాంతాలను సమంగా చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కరీంనగర్ జిల్లాను పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు. నీరును తరలించుకుని వెళ్తే ఈ ప్రాంతంలోని పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని అన్నారు.



**సాగునీటి కోసం రైతుల ఎదురుచూపు....**

పొట్ట దశలో ఉన్న వరికి కావలసినంత నీరు కాలువల ద్వారా ప్రభుత్వం అందించడం లేదని, సాగునీటి కోసం రైతులు ఎదురుచూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎండాకాలంలో కూడా చెరువుల్లో మత్తళ్లు దూకేవని, ప్రభుత్వ చేతగానితనం వల్ల వరి పంటలకు కావలసిన నీరు కూడా అందివ్వలేని దుస్థితిలో ఉందని అన్నారు. ఖమ్మం, నల్గొండ జిల్లాలకు అక్కడున్న పెద్ద నాయ కుల పేరు కోసం ఇక్కడున్న రైతుల పంట లు ఎండగొడుతున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ ఏడాది సాగునీటి కొరత వల్ల పంటలు ఆశించినంతగా పండే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేసిన పంటలకు కావలసినంత నీరు అందించ లేని పరిస్థితి ఎందుకు దాపురించిందని ఆయన అన్నారు. రైతుల విషయంలో ప్రభుత్వం రాజకీ యాలు చేయరాదని, దేశానికి అన్నం పెట్టే రైతన్నను రాజకీయాల కోసం బలి పశువును చేయరాదని అన్నారు. కళ్ళముందే వేసిన పంట నీరు లేక ఎండిపోతుంటే రైతు కన్నీళ్లు పెడుతు న్నాడని, ఇది మంచిది కాదని ఆయన అన్నారు. ఈ ప్రాంత అవసరాలు తీర్చకుండా నీటిని తరలించకపోతే రైతుల పక్షాన ఆందోళన చేయ డం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి సాగు నీటి అవసరాలు తీర్చడానికి సిద్ధం కావాలని ఆయన అన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కరీంనగర్ జిల్లాలో ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించి నేటికీ 42 ఏళ్ల పూర్తి చేసుకొని 43వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా శుక్రవారం కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగర వేసి, ఎన్టీర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈకార్య క్రమంలో పాల్గొన్న పార్టీ ముఖ్యనాయకులు కళ్యాడపు ఆగయ్య, వంచ శ్రీనివాస్ రెడ్డి,సందభోయిన రాజేశం, తీగుట్ల రమేష్ కుమార్, రోడ్ల శ్రీధర్, ఆకుల కాంతయ్య, తాటికొండ శేకర్, సాయిల్ల రజ మల్లయ్య, ఇట్టే మల్లేశం, రోడ్ల శ్రీనివాస్, దేశ నరేందర్ దత్తు, ఎలుగూరి మారు తి, పేర్మాండ్ల సతీష్ గౌడ్, వేముల రాజేశం, మంగలారపు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి,ఉప్పు నారాయణ,మేకల రాయమల్లు, ఉల్లెందుల నర్స య్య, రాయవెని మల్లయ్య, ఆంజనేయులు, లక్ష్మీపతి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ వీడిన నాయకులను తిరిగి పార్టీలోకి తీసుకోము

**- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు**

**సూర్య - మానకొండూర్ :**

బీఆర్ఎస్ పార్టీ నుంచి వెళ్లిన వారిని మళ్ళీ పార్టీ లోకి తీసుకోవడం కుదరదని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు అన్నారు. మానకొండూర్ మండల కేంద్రంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. టిఆర్ఎస్ లో పది సంవత్సరాలుగా పదువులు అనుభవించి, ఇతర పార్టీలోకి వెళ్లే వారు బ్రోకర్స్ అని ఆయన వ్యాఖ్యానించారు. నేషనల్ పార్టీ బలహీనంగా ఉండటంతోనే బీఆర్ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ లాక్కుంటుం దన్నారు. అవకాశ వాది అయిన కడియం శ్రీహరి, వాళ్ల కూతురు కూడా పార్టీ మారడం సిగ్గు చేటన్నారు. కేశవ రావు, వాళ్ల కూతురు లకు బీఆర్ఎస్ పార్టీ మంచి గౌరవం ఇచ్చిందని గుర్తు చేశారు. ఆయన కూడా పార్టీ మారడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. 39 మంది ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ బలం గా ఉన్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఊరుకోమ న్నారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని బావిం చారు. కరీంనగర్ ఎంపీ గా వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపిం చేందుకు కృషి చేయాలని కోరారు.ఈ మీడియా సమావేశంలో జడ్పీటీసీ శేఖర్ గౌడ్, నాయకులు శాతరాజు యాదగిరి, రామంచ గోపాల్ రెడ్డి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పోలాడి వంశీధర్ రావు, నెల్లి శంకర్,ఇ. ఆంజనేయులు, అమిరుల్ల ఖాన్, తదితరులు ఉన్నారు.



## పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

**- ఏఐఎస్ఎఫ్**

**సూర్య, హుజూరాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం టెట్ పరీక్ష ఫీజు అధికంగా పెంచడం వల్ల నిరుద్యోగులపై పెను భారం పడుతుందని, పెంచిన ఫీజును వెంటనే తగ్గించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గతంలో టెట్ పరీక్ష ఒక పేపర్ రాస్తే 200, 2 పేపర్లు రాస్తే 300 ఫీజు ఉండేదని, కానీ ఇప్పుడు ఒక పేపర్ కి 1000 రూపాయలు, రెండు పేపర్లు రాస్తే 2000 రూపాయల ఫీజు పెట్టడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశ పరీక్షలు ఫీజులు తగ్గించి తక్కువ ఫీజులతో పోటీ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. కానీ ఎన్నికల హామీకి విరుద్ధంగా టెట్ పరీక్షకు అధిక ఫీజు పెట్టారని, లక్షలాది మంది నిరుద్యోగ అభ్యర్థులు టెట్ పరీక్షకు సన్నద్ధమవుతున్నారని, ఇప్పటికే బిఆర్ఎస్ పాలనలో పరీక్ష ఫీజులు కట్టి, కోచింగ్ తీసుకొని పరీక్షల్లో అవకతవకల వల్ల నిరుద్యోగులు ఆర్థికభారంతో ఉన్నారని, టెట్ పరీక్ష ఫీజు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం అయిందని, పాత ఫీజునే తీసుకోవాలని, అదే విధంగా పరీక్ష సెంటర్లను కూడా నిరుద్యోగులకు అందుబాటులో ఉండే విధంగా సెంటర్ల సంఖ్య కూడా పెంచాలని, దీని వల్ల నిరుద్యోగుల పై ప్రయాణ భారం తగ్గనుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా ఉండాలని, ప్రభుత్వం అధికారులు పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు.



## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**సూర్య, హుజూరాబాద్**

హుజూరాబాద్ ప్రాంతంలో గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని పట్టణంలోని వివిధ చర్చిలలో క్రైస్తవులు సాంప్రదాయ బద్ధంగా జరుపుకున్నారు. హుజూరాబాద్ పట్టణంలోని సిఎస్ఐ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకల సందర్భంగా రెవరెండ్ సిహెచ్ సతీష్ కుమార్ గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా బైబిల్ లోని పలు అంశాలను ఆయన చదివి వినిపించారు. భక్తులు శిలువ ధ్యానాన్ని చేశారు. పలువురు పాటలు పాడారు. పట్టణంలోని ఇతర చర్చిల్లో కూడా గుడ్ ఫ్రైడే పురస్కరించుకొని ఆయా పాస్టర్లు గుడ్ ఫ్రైడే పై బైబిల్ వాక్యములను తెలిపారు. రంగాపూర్, చెల్పూర్ గ్రామాలలోని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమములో పాస్టర్లు వినయ్, నవీన్ విల్సన్, సొల్లు బాబు, ప్రియాంక శరణ్, సొల్లు సునీత, గూడెపు రవీందర్, శ్రీలత, సబిత, ప్రతాప్, కె. శోభ జాన్సన్, కె. జ్యోతి, బి. భావన, డి. రాణి, నీలమ్మ, శైలజ, కనకలక్ష్మి, సురేఖ, యేముల పుష్పలత, ఏ. ప్రభావతి, సంపత్, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీలకు ప్రతి రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ కూలీలకు కొలతల నిబంధనలు లేకుండా ప్రతి రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.ఉపాధిహామీ కూలీలకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 రూపాయల వేతనం పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కూలీలకు ఒరిగేది ఏమిలేదని అన్నారు.క్షేత్రస్థాయిలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలకు నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక కొత్త నిబంధనలు తెచ్చి వారిని శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా ప్రతి రోజు కూలీ 600 రూపాయలు ఇవ్వడం ద్వారానే వారి కుటుంబ పోషణ సజావుగా జరుగుతుందని అన్నారు.

## కరీంనగర్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు గుండెపోటుతో అకాల మరణం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ టౌన్ కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాజా సైపుద్దీన్ అఖీల్ గుండెపోటుతో అకాల మరణం చెందారు.వీరి అకాల మరణం పట్ల జిల్లా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ , రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ , మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణతో పాటుగా పలువురు జిల్లా నేతలు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేశారు. కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగల కార్యకర్తగా, మైనారిటీ నాయకుడిగా గుర్తింపు పొందిన సయ్యద్ అఖీల్ మరణంతో కాంగ్రెస్ పార్టీ ఒక మంచి నాయకున్ని కోల్పోవడం బాధాకరమని, యువకుడైన సయ్యద్ అఖీల్ ఈ విధంగా తమకు దూరమవుతారని ఊహించలేదని, అఖీల్ మరణం ఆ కుటుంబ సభ్యులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని, అఖీల్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఆ భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించాలని ప్రార్థిస్తున్నామని నేతలు తెలిపినారు.



## లయన్స్ఇంటర్నేషనల్ జిల్లా 320G ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లయన్స్ఇంటర్నేషనల్ జిల్లా 320G ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా లయన్ ముత్యం శంకర్ గౌడ్ తల్లి ముత్యం లక్ష్మి లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ మానేరు 5వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అల్పా హర, అన్నప్రసాద వితరణ చేయడము జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ ముత్యం శంకర్ గౌడ్, లయన్ రావికంటి కృష్ణ కిషోర్ ,లైన్స్ క్లబ్ ఆఫ్ కరీం నగర్ మానేరు లయన్ రవీందర్ రెడ్డి, లయన్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య, వీణవంక**



పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పలువురిని అరెస్టు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఎల్మాటి ఆదిరెడ్డి ఇంటిలో కొంతమంది కలిసి పేకాట ఆడుతున్నారనే ఖచ్చితమైన సమాచారంతో ఎస్ఐ టి. తిరుపతి తన సిబ్బందితో కలిసి ఆదిరెడ్డి ఇంటిపై రైడ్ చేసి ఇంటిలో పేకాట ఆడుతున్న ఆదిరెడ్డి తో పాటు కామెడీ ప్రభాకర్ రెడ్డి, రేకుల చంద్రారెడ్డి, మాడ నరసింహారెడ్డి, గాలి రాజిరెడ్డి, సింగరేణి లక్ష్మయ్య, బండ రవీందర్ రెడ్డి, మాడ సంపత్ రెడ్డి లను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుండి 11930 రూపాయలను స్వాధీనం చేసుకొని అనంతరం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.



# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శనివారం 30 మార్చి 2024




# కుల వృత్తుల సంక్షేమానికి సర్కారు భరోసా

**- మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి**

**సూర్య జగిత్యాల టౌన్**

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కుల వృత్తిలను ప్రోత్సాహించేలా ప్రజలందరికి సంక్షేమ పథకాలు చేపడుతున్నారని మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని నాయీబ్రాహ్మణ ఫంక్షన్ హాల్లో నాయీబ్రాహ్మణ సంఘంఅధ్యక్షులు పెండెం మహేందర్ తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. నాయీబ్రాహ్మణ సేవా సంఘం కార్యవర్గ సభ్యులకు చైర్పర్సన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కుల సంఘాలను సమదృష్టితో చూస్తూ అన్ని



వర్గాలను బలోపేతం చేయటానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ప్రభుత్వం ప్రజల ఔన్నత్యాన్ని కాపాడుతూ సంఘాల బలోపేతానికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తారని తెలిపారు.పథకాల అమలులో అన్ని కుల సంఘాలకు లబ్ధి చేకూరే విధంగా ప్రయత్నం చేస్తానని తెలిపారు. అన్ని కులవృత్తులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం గొప్ప సంకల్పంతో ముందుకు సాగుతోందన్నారు. నాయీబ్రాహ్మణ సంఘంకు మా పూర్తి మద్దతు, సహకారం తప్పక ఉంటుందని తెలిపారు. అనంతరం చైర్పర్సన్ జ్యోతిని, అధ్యక్షులు పెండెం మహేందర్ ను సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, నాయీబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి రాచ్చమల్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మరిపెల్లి గంగరాజాం, సహాయ కార్యదర్శి మర్రిపెల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## జగిత్యాల ఎమ్మెల్యేకు పితృ వియోగం

**- డా. సంజయ్ కుమార్ కు పలువురి పరామర్శ**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల శాసన సభ్యులు డా సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది హనుమంత రావు (89) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందారు. ఆయన పార్థివ దేహాన్ని ధరూర్ క్యాంపులోని ఎమ్మెల్యే స్వగ్రహానికి తరలించారు.

**ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దిగ్భ్రాంతి**

జగిత్యాల నియోజక వర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తండ్రి సీనియర్ న్యాయవాది మాకునురి హనుమంత రావు మృతి పై పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హనుమంత రావుతో తనకున్న అనుబంధాన్ని జీవన్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు జీవన్ రెడ్డి ప్రగాడ సంతాపం తెలిపారు. హనుమంత రావు పార్థివ దేహానికి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నివాళులర్పించి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ సేవాదళ్ కృషి.

**సూర్య జగిత్యాల**




రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం కాంగ్రెస్ సేవా దళ్ ఆధ్వర్యంలో పూర్తి స్థాయి లో ప్రచార కార్యక్రమం చేపట్టి వారి గెలుపు కోసం కృషి చేస్తామని కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ అన్నారు. శుక్రవారం జగిత్యాలలో ఏరా ్పటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ నియం తృత్వ పాలన కు చరమ గీతం పాడి ప్రజా ప్రభుత్వానికి తెలంగాణా ప్రజలు పట్టం కట్టారని తెలిపారు. ఆరు గ్యారెంటీ ల అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నిజామాబాద్ పెద్ద పెల్లి పార్లమెంట్ అభ్యర్థుల గెలుపు కోసం సేవాదళ్ కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాలతో జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులను నియమించడం జరిగిందన్నారు. ఇందులో భాగం గా ధర్మపురి నియోజకవర్గ అధ్యక్షులుగా చిల్వాకోడూర్‌కు చెందిన చొప్ప దండి చంద్రయ్యను, జగిత్యాల, కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షులుగా ఎం.డి నాసర్ ను నియమించడం జరిగిందన్నారు. వీరి నియామకానికి సహక రించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పాక్స్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య,రాయికల్**

రాయికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను పాక్స్ సి.ఈ. ఓ ఎలిగేటి రవికుమార్ ప్రారంభించారు. రాయికల్ పట్టణంతోపాటు, మండలంలోని మహితపూర్, శివాజి నగర్, రామాజిపేట్, మూటపెల్లి, కొత్తపేట గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అనుసరించి, యాసంగి(రబి ) 2023-2024 వరి కోనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల పర్యవేక్షకులు కే.భూమేష్, జి.మహేష్, ఎన్. శంకర్, జి.సురేష్, పి.మహేష్, వి.ప్రశాంత్, శ్రీనివాస్, శంకర్ , రైతులు పాల్గొన్నారు.



## వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కల్వకోట గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన వీరభద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ఏనుగు రమేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయిని గంగారెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉరుమడ్ల లక్ష్మణ్,అధికార ప్రతినిధి చేపూరి నాగరాజు, బీ సీ సెల్ ప్రెసిడెంట్ మాదం వినోద్,మండల వైస్ ప్రెసిడెంట్ మార్గం నర్సారెడ్డి,మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ దుంపల శ్రీనాథ్,గ్రామ నాయకులు ఎడ్ల లక్ష్మి నర్సయ్య,ఎండీ యూసఫ్, గుగ్గిళ్ళ రమేష్, ఎండీ మోభిన్,ఫిరోజ్,ఆదే రవీందర్, భగవంతా రావు, వాజిద్, మోయిద్, ఫసి, సద్దాం, మండల సీనియర్ నాయకులు దాసరి శంకర్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, మ్యాదరి రాజారెడ్డి, గంగాధర్, మునుగూరి హన్మంతు, జిల్లా రమేష్, రాజేష్, బండ శంకర్, ఏళ్ల రాజేష్, కట్కూరి శేఖర్, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.





## రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య ధర్మపురి:**

ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద కరీంనగర్ పట్టణానికి రెనే హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 250 మంది భక్తులను పరీక్షించి 15 వేల విలువ గల మందులు ఉచితంగా పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు జక్కు రవీందర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దినేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్, పట్టణ ఆర్ఎంపి వైద్యులు వేముల నరేష్, కాంగ్రెస్ నాయకులు చిపిరిశెట్టి రాజేశ్, ఆసుపత్రి వైద్యులు ప్రశాంత్, సిబ్బంది తెరిసా, స్వాతి తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్నను ప్రకటించాలి

**సూర్య- కోరుట్ల**

ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కు ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించి గౌరవించాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ మానుక ప్రవీణ్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి తెలుగుదేశం జెండా ను ఎగురవేశారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పంపించేశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు తెలుగు రాష్ట్రాలలో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో కీర్తిశేషులు ఎన్టీఆర్ కేవలం 9 నెలల్లో అధికారం చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీఆర్‌కి దక్కిందని ,అలాగే ప్రపంచ చరిత్రలో రికార్డులు తిరగరాసి చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్



అధికారం చేపట్టిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం, జనత వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమానహక్కు, పక్కా గృహ నిర్మాణ పథకం, పటావ్యరి పటేల్ వ్యవస్థ రద్దు, మాండలిక వ్యవస్థ, బడుగు బలహీనవర్గాల, రాజకీయ రంగంలో మహిళలకు రిజర్వేషన్స్ స్థానిక సంస్థలలో అవకాశం కల్పించి ,అలాగే రైతులకు 50 రూపాయలకు కరెంట్ పై స్లాబ్ పద్ధతి రాజకీయరంగంలో తెలుగు ప్రజలకు ఒక గుర్తింపు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ అని, అలాగే సినీ రంగంలో కృష్ణుడు, దుర్యోధనుడు, కర్ణుడు, రాముడు పాత్రలలో వీరమై చరిత్ర సృష్టించిన ఎన్టీఆర్ కి వెంటనే కేంద్ర ప్రభుత్వం భారతరత్న బిరుదు ప్రకటిం చాలని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు .ప్రపంచ తెలుగు ప్రజలు ఎంతో సంతోషిస్తారని ఆయన అన్నారు .ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎనుగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బాల మారుతి, ఉపాధ్యక్షులు బాదం మోహన్, టి నరహరి, పాతర్ల విజయ్, రమేష్, ఎండి నజీర్, కటకం మహాదేవ్, అంజన్న సీనియర్ నాయ కుడు, విజయ, మల్లేశ్వరి, జ్యోతి, కవిత, పద్మ, లక్ష్మి, దివ్య, నందిని పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి సూక్ష్మ విరాళాలు అందించండి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

బిజెపి పార్టీ బలోపేతానికి అభిమానులు, ప్రజలు సూక్ష్మ విరాళాలను అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి సూక్ష్మ విరాళ ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి సందర్భంగా పార్టీ జాతీయ నాయకత్వం ప్రత్యేక సూక్ష్మ విరాళ ప్రచారం ప్రారంభించిందని అన్నారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, దాతలు రూ.5, రూ. 50, రూ. 100, రూ. 500, రూ.1000 లను సహకార ఎంపికల నుండి ఎంచుకోవచ్చన్నారు.



ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఈ సూక్ష్మ విరాళాల ప్రచారం ద్వారా కార్యకర్తలు మిలియన్ల మంది వ్యక్తితో కనెక్ట్ అవుతారని అన్నారు. నమో యాప్ లోని డొనేషన్ మాడ్యూల్ ద్వారా విరాళాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, కౌన్సిలర్ ఫైళ్ళ వెంకట రెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రావుల వేణు, జీడి మల్లేష్, రామిడి ఆది రెడ్డి, తిరుపతి రెడ్డి, భూపతి ప్రవీణ్, మోడెం రవి, యాంసాని శశిధర్, గంగిశెట్టి ప్రభాకర్, తూర్పాటి రాజు, కక్కెర్ల రేణుక, తాళ్లపల్లి దేవేంద్ర, గుర్రం సంతోష్, తూర్పాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నవదుర్గ అమ్మవారికి జెడ్పి చైర్ పర్సన్ పూజలు

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల అర్బన్ మండలం మోతె శివారులోనీ నవదుర్గ అమ్మవారిని జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ దంపతులు శుక్రవారం దర్శించుకుని అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ఓడి బియ్యం సమర్పించారు. ఎమ్మెల్సీ కవితపై అమ్మవారి నిండు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తూ జిల్లా ప్రజలందరూ అమ్మవారి దీవెనలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.



## ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో శ్రీ లక్ష్మీనం సింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజక వర్గం ఇంచార్జ్ డా.బోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట బూత్ అధ్యక్షులు బందెల మల్లయ్య, జగ్గుల గంగారెడ్డి, యాల శ్రీనివాస్ రెడ్డి, బొల్లారపు రాజేశం, కోల నారాయణ, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, రాయికల్**

తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాయికల్ మండల కేంద్రములో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఎన్టీఆర్ చిత్రపటానికీ పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నిజామాబాదు పార్లమెంటు కమిటీ కార్యనిర్వాక కార్యదర్శి సోమ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ పెట్టిన తొమ్మిది నెలలో అధికారం లోకి రావడం జరిగిందనీ,రెండు రూపాలయలకు కిలో బియ్యం,సగం ధరకే జనతా వస్త్రాలు,గృహ నిర్మాణం వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మోర గణేష్,మండల ప్రధాన కార్యదర్శి బోల్లారపు రాజేశం, నామాని లక్ష్మి నరుసయ్య,సురకంటి చిన్న రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి

**సూర్య చిగురు మామిడి....**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమనీ సుందరగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్ అన్నారు. చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో 18లక్షల రూపాయల ఈజిఎస్ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులు జోరుగా కొన సాగుతున్నాయి.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ సుందరగిరి గ్రామానికి ఒకే విడుతలో 18లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి కేటాయించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డికి గ్రామస్తులు కార్యకర్తలు,నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోనీ అన్ని గ్రామాలలో సిసి రోడ్లు వేయించాలని చిగురుమామిడి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరు పతిరెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కోరారు .గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులు లేకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల దృష్టికి గాని కాంగ్రెస్ నాయకుల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి పోన్నం ప్రభాకర్ ప్రజలను కోరారు. చిగురు మామిడి మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడలకు సిసి రోడ్ల నిర్మాణా పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా పని చేయి స్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాజామాజీ సర్పంచ్ శ్రీమూర్తి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గందె రాజయ్య,తదితరులు ఉన్నారు.

## రసాభాసగ మహాజనసభ

**సూర్య మల్లాపూర్**

మండలంలోని సిరిపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బద్దం అంజిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మహాజన సభ రసాభాసగా కొనసాగింది. పాత సిఈఓ చేసిన నిర్వాకం తెలిసిందే. అయితే అతని వద్ద నుండి సుమారు 3కోట్ల 12లక్షల వరకు డబ్బు రికవరీ చేయాల్సి వుండగా అధికారులకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినప్పటికీ తమకేం పట్టనట్లు వ్యవహరించడం పై రైతులు, పాలకవర్గం ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య పై చర్చించుటకు మహా జన సభకు రావాల్సిందిగా డిసివో, బ్యాంక్ మెనేజర్ లను కోరినప్పటికి రాలేదు. దింతో రైతులు నిరాశ వ్యక్తం చేసారు. ఇంతకి రికవరీ అవుతుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ మేరకు చైర్మన్ అంజిరెడ్డి మాట్లాడుతూ.. అధికారులు తప్పనిసరి రికవరీ చేసేలా చర్యలు తీసుకోవాలని లేని యెడల సహాకార సంఘం సంబంధించిన ఆస్తులు పాలకవర్గం సమన్వయంతో అమ్మి అయిన సరే రైతులకు న్యాయం చేస్తామని అన్నారు.





## మున్నూరు కాపు సంఘం సభ్యుల నియామకం

**సూర్య గన్నేరువరం**

మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన పురం శెట్టి రమేష్ ను జిల్లా మున్నూరు కాపు యువత అధ్యక్షుడు గా గంప మహేష్ ను ప్రధాన కార్యదర్శిగా నియామకం అయ్యారు. శుక్రవారం రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు రోల్లా సతీష్ వారికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజు ల్లో మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానని , ప్రభుత్వం ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పొరేషన్ లో కుల సంఘాల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు.కుల సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొనగల మహేష్, చింతపండు మహేందర్ కు పురం శెట్టి బాలయ్యకు, తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## సూక్ష్మ విరాళ ప్రచారం ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ధూబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన బిజెపి సూక్ష్మ విరాళ ప్రచారాన్ని బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు ప్రారంభించారు. సూక్ష్మ విరాళా ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి బోయిన్పల్లి ప్రవీణ్ రావు ఈ సందర్భంగా మాట్లాడారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి సందర్భంగా పార్టీ జాతీయ నాయకత్వం ప్రత్యేక సూక్ష్మ విరాళం ప్రచారం ప్రారంభించిందన్నారు. సూక్ష్మ విరాళం బిజెపిని మరింత బలోపేతం చేయడానికి దోహదపడుతుందన్నారు. పార్టీ సభ్యులు , కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, దాతలు రూ.5, రూ 50, రూ.100, రూ.500 , రూ.1000 లను సహకార ఎంపికల నుండి ఎంచుకోవచ్చన్నారు. ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఈ సూక్ష్మ విరాళాల ప్రచారం ద్వారా కార్యకర్తలు మిలియన్ల మంది వ్యక్తితో కనెక్ట్ అవుతారన్నారు. నమో యాప్ లోని డొనేషన్ మాడ్యూల్ ద్వారా విరాళాలను సేకరించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయ కులు ప్రఫుల్, పురం హరి, కులగాని శ్రీనివాస్, హరి ప్రసాద్, నరేందర్, రవీందర్, గుంజేటి శివకుమార్, తోట అనిల్, సుధాకర్, చింతల శ్రీనివాస్ రెడ్డి, చిట్టిబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు



## తెదేపా ఆధ్వర్యంలో వృద్ధ ఆశ్రమంలో అన్నదానం

**సూర్య, రాయికల్**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాయికల్ కు చెందిన,ే ంగుంట గ్రామంలో గల నివేదిత వృద్ధాశమంలో కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం ఎన్టీఆర్ నాయకత్వంలో అధికారం చేపట్టి, చరిత్ర సృష్టించినదని, తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.రెండు రూపాయల కిలో బియ్యం, జనతా వస్త్రాలు,ఆస్తిలో మహిళలకు సమాన హక్కు,గృహ నిర్మాణ పథకం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు,మహిళలకు ఎన్నికల రిజర్వేషన్, బలహీన వర్గాలకు రాజకీయంలో చైతన్యం,మాండలిక వ్యవస్థ వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి,తెలుగు ప్రజల గుండెలలో ఉన్న వ్యక్తి ఎన్టీఆర్ అని, రాబోయే రోజులలో ఆంధ్రప్రద్దేశ్ లో తెలుగుదేశం ప్రభుత్వం వస్తుందని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు అవుతారని ఆయన అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బాలే మారుతి,చొప్పరి శేఖర్,ఎండి నజీరుద్దీన్,షేక్ దస్తగిరి, ఎనిగందుల శ్రీనివాస్,మహమ్మద్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల బాధలు తెలిసిన వినోద్ కుమార్ నే ఎంపీగా గెలిపించాలి

**- టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ - ఇల్లంతకుంటలో యూత్ నాయకులతో సమావేశం**

**సూర్య, ఇల్లంతకుంట**



నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి,ప్రజల సంక్షేమం కోసం,అభివృద్ధి కై ఆరాటపడే విద్యావంతుడు బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం ప్రతి ఒక్క బీఆర్ఎస్ యూత్ నాయకుడు కృషి చేయా లని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ యూత్ నాయకులతో సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు బోయినపల్లి వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు ?వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ తీసుకువచ్చాడని, మనోహర్- కొత్తపల్లి రైల్వే లైన్ తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఐదేళ్లు కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఐదు రూపాయలు కూడా తీసుకురాలేదని, నవోదయ పాఠశాల, వేముల వాడ, కొండగట్టు ఆలయాల అభివృద్ధి కోసం ఐదు కొత్తలు కూడా తేలేదన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని, రుణమాఫీ చేస్తామని,రైతుభరోసా ద్వారా రైతులకు ఇస్తామన్న ?15వేల సాయం చేయలేదన్నారు. ఈ సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, జిల్లా యువజన నాయకులు జక్కుల నాగరాజు, ఏనుగు రవీందర్ రెడ్డి, యువ జన విభాగం మండల నాయకులు.ఎండి సాదుల్, ఏంద్ర చందన్, సావనపల్లి అనిల్ కుమార్, పట్నం శ్రీనివాస్, బాలకిషన్, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్, వొళ్ళలా వెంకటేశం, కూనబోయిన రఘు,పండగ భాస్కర్, మల్యాల శేఖర్,కుశ నరేష్, శశి, నాగరాజు, నరేష్ తోట తిరుపతి, అంజయ్య, మధు,కార్తీక్, శ్రీకాం త్, బర్ల రమేష్, సతీష్,లింగంపల్లి బాబులు పాల్గొన్నారు.



## చెక్ పోస్ట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**సూర్య, తంగళ్ళపల్లి**

ల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని ట్రైనీ ఐపీఎస్ రాహుల్ రెడ్డి తో కలసి ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ అఖిల్ మహాజాన్.చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,రానున్న లోక్ సభ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా జిల్లా సరిహద్దుల్లో 06 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు,నగలు, ఇతరత్రా సొత్తును సీజ్ చేసి జిల్లా గ్రీవియన్స్ కమిటీ కి అప్పజెప్పడం జరుగుతుందన్నారు.ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని సూచించారు.ఎస్పీ వెంట ఎస్.ఐ సుధాకర్ సిబ్బంది ఉన్నారు.



## రైతు సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం

**సూర్య సిరిసిల్ల టౌన్**

రైతు సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణమని, కమిషన్ల కోసం కూలిపోయే కాళేశ్వరం లాంటి కట్టడాలను కట్టి కప్పి పుచ్చుకోవడం బిఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిపోయిందని సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ రాష్ట్ర నాయకులు గడ్డం నరసయ్య ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల పర్యటనలో ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడిన తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ,ఏనాడు కౌలు రైతుల గురించి మాట్లాడని మాజీ మంత్రి కేటీఆర్ నిన్నటి రోజున కౌలు రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని,ఎన్నికల కోడ్ వల్ల జాప్యం జరుగుతుందని అన్నారు.కమిషన్ల కోసం కూలిపోయే కాళేశ్వరం లాంటి కట్టడాలను కట్టి కప్పిపుచ్చుకోవడం బిఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిపోయిందని అన్నారు.ఎప్పుడు గుర్తుకు రాని రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారంటే శోచనీయమని,సిరిసిల్లలో కొన్ని ప్రైవేట్ పంక్షన్లకు వచ్చిన కేటీఆర్ రైతులు ఏమైనా అనుకుంటారనే వారిని పరామర్శించడం జరిగిందే ఏ తప్ప వారిపై ప్రేమతో కాదని అన్నారు.రైతులను పట్టించుకోక, కాల్వలు పూర్తి చేయక నీళ్ళు తేని మీరు మాట్లాడం సిగ్గుచేటని,గత ప్రభుత్వంలో మీరు చేసిన మోసాలు, దోపిడీ వల్లనే రైతులకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అన్నదాతలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్,వైద్య శివప్రసాద్,వెలుముల తిరుపతి రెడ్డి,మ్యాన ప్రసాద్,గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తడగొండలో చలివేంద్రం ప్రారంభం

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శుక్రవారం చేపూరి లచ్చమ్మ స్మారకార్థం ప్రారంభించారు. ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఇట్టి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు చేపూరి లచ్చవ్వ కుమారుడు చేపురి మల్లయ్య తెలిపారు. ఇట్టి నిర్వాహనను చేపురి బ్రదర్స్ ఆధ్వర్యంలో వేసవి కాలమంతా కొనసాగించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలు వాహనదారులు ప్రతి ఒక్కరూ వినియోగించుకోగలరని ఈ సందర్భంగా వారు కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ చేపురి వరలక్ష్మి కనకయ్య ,ప్రజా ప్రతినిధులు ప్రజలు యువకులు పాల్గొన్నారు.





## ఓటు హక్కు వినియోగంపై కళా ప్రదర్శనలు

**- డి.పి.అర్. ఓ. వంగరి శ్రీధర్**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం దుంద్రపల్లి గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు తమ కళా ప్రదర్శనను ప్రదర్శించారు.ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కు పై గొప్ప అవగాహనను పెంపొందిస్తున్నారనీ జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు శ్రీదర్ రెడ్డి, రాములు, పొత్తూరి రాజు,గడ్డం దేవయ్య,పుడూరి సంజీవ్,అంతడుపుల ఝాన్సీ,అంతడుపుల లావణ్య,కిన్నెర శ్రీలత, అనుముల శిరీష,తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**- రైతు యువజన అధ్యక్షులు మర్రి రాజు**

**సూర్య చందుర్తి**



తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాదు నలగొండ జిల్లాలలో మాదిరిగా చందుర్తి మండలం లో వరి నాట్లు ముందుగానే వేసి ముందుగానే హార్వెస్టింగ్ జరుగుతుందని ఇప్పటికే 25 శాతం వరి పొలాలు హార్వెస్టింగ్ చేశారని దీనికిగాను ప్రభుత్వము చందుర్తి మండలం లో వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయాలని చందుర్తి మండల రైతు యువజన సంఘం అధ్యక్షులు మర్రి రాజు పాత్రికేయుల సమావేశంలో అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో ఇంత ముందు హార్వెస్టింగ్ జరిగిన రెండు మూడు నెలల దాకా కొనుగోలు ఏర్పాటు చేయకపోతే రైతు అన్ని విధాల నష్టపోయే పరిస్థితి వస్తుందని కావున సొసైటీ ఐ కే పి ల ద్వారా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి రైతులు నష్టపోకుండా ప్రభుత్వము చూడాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో యువ రైతులు పెద్ది శ్రీనివాస్ కోన సురేష్ కోట తిరుపతి తదితరులు ఉన్నారు



## రేపాక-బెజ్జంకి మీదుగా ఇల్లంతకుంటకు బస్సును పునప్రారంభించాలి

**సూర్య,ఇల్లంతకుంట**

మండలములోని రేపాక-బెజ్జంకి మండల కేంద్రం నుండి ఇల్లంతకుంట కు ఆర్ టి సి బస్సును పున ప్రారంభించాలని రేపాక గ్రామస్థులు కోరారు.గత నాలుగు సంవత్సరాల క్రితం కరీంనగర్ బెజ్జంకి రేపాక మీదుగా ఇల్లంతకుంటకు బస్సు సౌకర్యం ఉండేదన్నారు. గత కరోన నేపథ్యంలో బస్సును రద్దు చేశారు. అప్పటినుండి ఎన్ని సార్లు ప్రజాప్రతినిధులు, ఆర్ టి సి అధి కారుల దృష్టికి తీసుకుపోయమన్నారు. బస్సు రద్దు కావడంతో రేపాక, సోమా రంపేట గ్రామస్థులకు,చదువుకునే విద్యార్థులకు బస్సు రాకపోవడంతో ప్రయి వేట్ వాహనాల ద్వారా వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కరీం నగర్, సిరిసిల్ల ఆర్టిసి డిపోల మేనేజర్లకు ఇల్లంతకుంట నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. వెంటనే బస్సును పున ప్రారంభించాలని ప్రభుత్వం కల్పిస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందేలా చూసి, సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో రేపాక మాజీ ఎంపీటీసీ తోట మధుసూ దన్,నాయకులు, గ్రామ స్తులు ఆర్కంతపు ఆనంద రెడ్డి,అన్నాడి బాలరెడ్డి, చింతల పెల్లి సంపత్ రెడ్డి, నర్ర వెంకట్ రెడ్డి,బచ్చు మల్లయ్య, నారాయణ, రొండ్ల ముత్యం రెడ్డి లున్నారు.

## జడ్పీ చైర్మన్ పరామర్శ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో రేండ్ల స్వరూప ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శంకేసి రవీందర్, మాజీ మార్కెట్ చైర్మన్ పూదరి సత్యనారాయణ, మ్యాదరబోయిన కుమార్, ఆసం తిరుపతి, రేండ్ల అశోక్, సయిండ్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఆ కుటుంబంలో అంతా విద్యాధికులే....!

## - ఒకరు సర్పంచ్, సీఈవో, 7 డాక్టర్లు, 3 ఇంజనీర్లు, టీచర్లు...

**సూర్య, హుజురాబాద్**



సి. వీరయ్య అనే పేరు తెలియని వారు హుజురాబాద్ డివిజన్ లో లేరు... రిటైర్డ్ ప్రిన్సిపల్‌గా, పెర్కపల్లి గ్రామ సర్పంచ్ గా ఆయన సుపరిచితుడు ఆయన ఎందరికో విద్యాబుద్ధులు నేర్పిస్తే, ఆయన కుటుంబం అంతా విద్యాధికులే కావడం విశేషం. సరస్వతి దేవి వాళ్ళింట్లో కొలువై ఉన్నదా అని అనుకుంటారు. వివరాల్లోకెళితే... హుజురాబాద్ పట్టణంలో పాత మార్కెట్ ఏరియాలో ఉండే సీరంశెట్టి వీరయ్య హుజురాబాద్, పరకాల లో ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ గా చేసి రిటైర్ అయ్యారు. తరువాత పెర్కపల్లి సర్పంచ్ గా ఎన్నికయ్యారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. పెద్దవాడు రమేష్ సిద్దిపేట జెడ్పి సీఈవోగా, చిన్నవాడు భాస్కర్ ప్రముఖ పిల్లల డాక్టర్ గా పనిచేస్తున్నారు. కూతుళ్లు ఉమా హెచ్ఎం గా, రమ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తుంది. కాగా రమేష్ పిల్లలు మేఘన, సాయిలు డాక్టర్లు కాగా భాస్కర్ పిల్లలు శ్రియ, సాయి, ప్రీతమ్ లు డాక్టర్లే. ఉమా పిల్లల్లో కళ్యాణ్, ప్రవీణ్ డాక్టర్లు కాగా, రమ పిల్లలు తేజస్విని డాక్టర్, మనస్విని లాయర్. కోడలు టీచర్ కాగా అల్లుళ్ళు లెక్చరర్, ఎల్ఐసి ఆఫీసర్ గా పని చేస్తున్నారు. అన్ని కుటుంబాలు ఆ కుటుంబంలోని పిల్లల్లా చదువులో గొప్ప వాళ్ళు అయితే బాగుంటుంది.

# బాధితులు పోలీస్ స్టేషన్లో నేరుగా ఫిర్యాదు చేయాలి

## - బోయినపల్లి ఎస్ఐ పృథ్వీదర్

**సూర్య బోయినపల్లి**

బోయిన్పల్లి మండలంలో ఎవరైనా బాధితులు చేయదలుచుకుంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు చేయయని బోయినపల్లి ఎస్ఐ పృథ్వీదర్ తెలిపారు.వరదవెల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన మీకోసం ప్రోగ్రాంలో ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులు చేయడానికి ఎలాంటి పైరవీలు గాని మధ్యవర్తులు గాని అవసరం లేదని నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు చేసినట్లయితే బాధితులకు తగిన న్యాయం చేస్తామని అన్నారు .ఎవరినీ నమ్మవద్దని నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు చేయగలరని అన్నారు. అదేవిధంగా దొంగతనాల గురించి, సైబర్ క్రైమ్ గురించి, షీ టీమ్స్ గురించి, భూ తగాదాల గురించి, ఎన్నికల గురించి ప్రజలకు వివరించారు.



# కేశోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులను కలిసిన 'గోమాస'

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి బసంత్ నగర్ లోని కేశోరామ్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులను శుక్రవారం బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కలిసి వారికి అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజేపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద జరిగిన గేట్ మీటింగ్ లో గోమాస పాల్గొని మాట్లాడారు. ముందుగా ఇక్కడ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రస్థాయిలో కేశోరామ్ సిమెంటు కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోతే పార్లమెంటులో ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడ పని చేస్తున్న కార్మికులకు అండగా ఉంటానని, కాంట్రాక్టు కార్మికులు, పర్మినెంట్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను సాధ్యమైనంత వరకు త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మరో మారు భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమమే నరేంద్ర మోడీ ధ్యేయమని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి మరో మారు నరేంద్ర మోడీని ప్రధానిని చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తపల్లి, ఈసాలతక్కల్లపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీలను కలిసి వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు శ్రీరాముల సత్యం, మామిడాల శ్రీనివాస్, పాత దేవెందర్, మేర్గు నరేష్, తిప్పని రాజుకుమార్, గండికోట కుమార్, గన్నవరపు సాయి, పద్మ, బరుపటి నారాయణ, పైతరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన అరెపల్లి మోహన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



బీజేపి నాయకులు,మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్ బీజేపి పార్టీకి రాజీనామా చేశారు.ఆయన తిరిగి హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ ఇన్చార్జి మున్షీ,మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో చేరారు.

# అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

## - ప్రజలు సమాచారం అందించాలి: డిఎస్పి ఉమామహేశ్వర్ రావు

**సూర్య మల్లాపూర్**



నిషేధిత గంజాయిని గుట్టు చప్పుడు కాకుండా ద్విచక్ర వాహనం పై అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను సిఐ పి. నవీన్, మల్లాపూర్ ఎస్ఐ పబ్బ కిరణ్ కుమార్ శుక్రవారం పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశానుసారం మెట్‌పల్లి డిఎస్పి ఉమామహేశ్వర్ సూచనల మేరకు మండలంలోని ఓబులాపూర్ చెక్ పోస్ట్ వద్ద ప్రత్యేక నిఘా వుంచారు. శుక్రవారం మద్యాహ్నం వాహనాలు తనిఖీ చేస్తుండగా ఖానాపూర్ వైపు నుండి ఓబులాపూర్ కు వస్తున్న ద్విచక్ర వాహనం పై అనుమానాస్పదంగా వున్న ఇద్దరు వ్యక్తులను తనిఖీ చేయగా 200గ్రా. ల గంజాయి తో పట్టుబడ్డారు. నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, నర్నూర్ ప్రాంతానికి చెందిన నాంపల్లి రమేష్ (40), మరో మైనర్ బాలుడు గంజాయి అక్రమ రవాణా కు పాల్పడ్డారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలిస్ స్టేషను లో పాత్రికేయుల సమావేశం నిర్వహించి డిఎస్పి ఉమామహేశ్వర్ రావు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ.. గంజాయి మహమ్మారి యువత భవిష్యత్తు ను నాశనం చేస్తుందని తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని. మత్తు పదార్థాలు, గంజాయి రవాణాకు సంబంధించి పోలిసులకు సమాచారం అందించాలి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి గంజాయి నిందితులను పట్టుకున్న పోలీస్ సిబ్బంది కిరణ్ కుమార్, రాజేష్, మారుతి లను అభినందించారు.

# వైభవంగా ధర్మపురీశుల రథోత్సవం

**సూర్య ధర్మపురి:**



జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో ఈనెల 20 నుండి జరుగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ధర్మపురీషులు రథోత్సవ వేడుక దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ యోగ, ఉగ్ర నరసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ రామలింగేశ్వర స్వామి వార్ల రథోత్సవ వేడుక వేలాది మంది భక్తుల జయ జయ ధ్వనుల మధ్య అత్యంత వైభవంగా సాగింది. దేవస్థానం ఆధ్వర్యంలో రథోత్సవానికి ముందు యజ్ఞాచార్యులు కందాలై పురుషోత్తమాచార్య ఆధ్వర్యంలో పూర్ణాహుతి, బలిహరణ కార్యక్రమాలు నిర్వహించారు. వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, నంబి శ్రీనివాసచార్య, వంశీలు స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం ముందు పూలతో అలంకరించిన రథాల పైన స్వామి వారల ఉత్సవమూర్తులను ఆశీనులను చేయగా భక్తులు వరుస క్రమంలో క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయం ముందు నుండి స్థానిక నంది కూడలి వద్దకు స్వామివారి రథాలను ఊరేగించగా భక్తులు, మహిళలు, దారి పొడవునా మంగళహారలతో స్వామి వారాలకు స్వాగతం పలికారు. రథాలపై ఆశీనులైన స్వామివారలపై బుక్కా గులాలు చల్లి తమ భక్తిని చాటుకున్నారు వివిధ ప్రాంతాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ధర్మపురి క్షేత్రం జనసంద్రం గా మారింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు గా జక్కు రవీందర్, ముత్తినేని మల్లేష్, బాదినేని సత్యనారాయణ, రామ్దేని మొగిలి, దాసరి పురుషోత్తం ఎదులాపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్, పసుపు నూటీ శ్రీకాంత్, మాదాసు మల్లేష్, లశెట్టి సుజాత నందయ్య స్వామి, కొమురెల్లి పవన్ కుమార్, నేదునూరి శ్రీధర్, వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ, ముత్యాల శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్, ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు , సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

**ఆర్యవైశ్య వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథోత్సవం సందర్భంగా ఆర్యవైశ్య వాసవి సేవాదళ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగింది. ఈ కార్యక్రమాలో దేవస్థానం కమిటీ సభ్యులు జక్కు రవీందర్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మురికి శ్రీనివాస్, వాసవి సేవాదళ్ అధ్యక్షులు ముత్యపు రమేష్, వైశ్య సంఘం నేతలు చౌడారపు సతీష్, పైడి మారుతి, కొండ వినయ్, జక్కు దేవేందర్, రంగ శంకరయ్య, గుని శెట్టి రవీందర్, నలమాసు సంతోష్, సందీప్, చాడ వెంకటరమణ, సిర్ప రాము, కొల్లేటి మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.



# నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలి

## -ఆర్జీ-3 & ఏపిఏ ఏరియాలలో సిఅండ్ఎండి ఆకస్మిక పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**

నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం అన్నారు. శుక్ర వారం రామగుండం-3 ఏరియా లోని ఓసీపీ-2 ఉపరితల గనిలో పర్యటించారు. దీనిలో భాగంగా ముందుగా వ్యూ పాయింట్ వద్ద ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఉపరితల గనిలో నడుస్తున్న మట్టి, బొగ్గు వెలికితీత పనులను పరిశీలించారు. క్వారీ నీ సందర్శించారు. బేస్ వర్క్ షాప్ నందు గల పని స్థలాలను, యంత్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ లో



జరుగుతున్న 3-సీమ్ పంచ్ ఎంట్రీ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ఆర్జీ-3 ఏరియా అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. అలాగే సంస్థ నిర్దేశించుకున్న 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి,రవాణా లక్ష్యాలను భద్రతతో సాధించుకోవడానికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్(ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ )జి. వెంకటేశ్వరరెడ్డి, ఆర్జీ-3 జీఎం. నరేంద్ర సుధాకర రావు, ఏపిఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్లు పాలపర్తి ఎలీషా, సీతారామం, ఎస్వోటు జిఎంలు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్. వెంకటరమణ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు టి.రఘురాం, ఎం.నాగరాజు, మేనేజర్లు కె.వి.రామారావు, తిరుపతి లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



### నిరుపేద యువతికి పుస్తే,మట్టెలు పంపిణీ చేసిన ఆధ్యాత్మిక సంస్థ.

**సూర్య,రాయికల్**

సత్య సాయి భజన మండలి సేవ సంస్థ సభ్యులు రాయికల్ పట్టణానికి చెందిన నిరుపేద యువతి గొల్లపెల్లి నవ్య వివాహ సందర్భంగా మంగళ సూత్రము, మట్టెలు,తాంబూలం,బిందె అందజేశారు.అలాగే కార్యక్రమానికి హాజరైన ప్రత్యేక అతిధులు జిల్లా కన్వీనర్ వెలయేశ్వర్-పావని, వాసాల శేష షయన -ఉమ దంపతులు తపోవనం పుస్తకాలను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి భజన మండలి రాయికల్ కన్వీనర్ గాజంగి అశోక్,బిరుదు రాజు సుభాష్ రాజు,మండలోజు రవికుమార్,కుంబోజి రవి, శ్రీరాముల లక్ష్మి నారాయణ,మామిడాల భీమయ్య, ఎలిగేటి దేవరాజం, వెగ్యరపు రమేష్, మామిడాల లక్ష్మి నారాయణ,మహిళా ఆధ్యాత్మిక కన్వీనర్లు బిరుదు రాజు మమత,ఆడెపు గీత, శ్రీరాముల ప్రభావతి, మామిడాల సువర్ణ, మామిడాల సుజాత,కుంభోజి లత,సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడిగా పూడూరి చందు

**సూర్య మల్యాల**



బిఆర్ఎస్ మండల విద్యార్థి విభాగం అధ్యక్షుని గా మల్యాల మండలం కేంద్రానికి చెందిన పూడూరి చందును కరీంనగర్ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి నియమించగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేతుల మీదగా నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూడూరు చందు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### ప్రతి వాహనదారుడు నియమ, నిబంధనలు పాటించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి వాహనదారుడు నియమ, నిబంధనలు పాటించాలని మంథని సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. రామగిరి మండలం పన్నూర్ ఎక్స్ రోడ్డు వద్ద మంథని సీఐ వెంకటేశ్వర్లు, కమాన్పూర్ ఎస్ఐ కాత్రేపు సందీప్ కుమార్ లు వాహన తనిఖీలు నిర్వహించారు. వాహన తనిఖీల్లో భాగంగా కార్లు మరియు ఇతర వాహనాల విండో గ్లాస్ లకు బ్లాక్ స్టికెరింగ్ గల వాహనాలను ఆపి వాటికి ఫైన్ వేసి బ్లాక్ స్టికెరింగ్ ను అక్కడే తొలగించడం జరిగింది. అదే విధంగా వాహనదారులు బ్లాక్ స్టికర్లు ఉపయోగించిన మరియు అనుమతి లేకుండా సైరన్ ను ఉపయోగించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

### అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో ట్రాక్టర్లో దొంగతనంగా మామిడాలపల్లి మానేరు వాగులో నుండి ఇసుకను తీసుకొని వెళ్లి అక్రమంగా అమ్ముకుంటున్నారు. ఆ ట్రాక్టర్, డ్రైవర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి ట్రాక్టర్ డ్రైవర్, ఓనర్ అయిన బొంగోని తిరుపతి, పురంశెట్టి రవీందర్ ల పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో గల గ్రామాలకు చెందిన ట్రాక్టర్ యజమానులు, వేరే మండలం వారు ఎవరైనా వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని పేర్కొన్నారు.



### పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రామడుగు / కరీంనగర్ ప్రతినిధి**

రామడుగు మండలం వెధిర జిల్లా పరిషత్ పాఠశాలలో 1991- 92 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం జరిగింది .ఈ సందర్భంగా తమకు విద్యను అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళి, రిటైర్డ్ పీఈటీ దొడ్డ లచ్చిరెడ్డి ,రిటైర్డ్ ఉపాధ్యాయులు విజయలక్ష్మి, శైలజ, భారతి లతోపాటుగా పలువురు పాల్గొన్నారు .ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న పూర్వ విద్యార్థులు వేదికపై తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు.



### యువత క్రీడల్లో రాణించాలి

**సూర్య గన్నేరువరం**

మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ లో శుక్రవారం ఉమ్మడి బెజ్జంకి, గన్నేరువరం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతిగా 12వేలు, రెండవ బహుమతి 6వేలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మెర రవీందర్ రెడ్డి,తాళ్లపల్లి రవికుమార్ గౌడ్ ,రాజు గౌడ్, రాకేష్,అజయ్, మహేష్,అరవింద్,క్రాంతి,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



### వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఇబ్రహీంపట్నం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం యాసంగి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిఓ సత్యనారాయణ మాట్లాడుతూ దళారులకు దాన్యం విక్రయించి నష్టపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కనీస మద్దతు ధర కల్పించడానికి రైతుల నుండి నేరుగా వరి కొనుగోలు కేంద్రంను గ్రామంలో ప్రారంభించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నిజాముద్దీన్, ఏఎంసి కార్యదర్శి నీరటి సురేందర్, సంఘం కార్యదర్శి మంత్రి సతీష్ కుమార్, సంఘ స్టాఫ్, రైతులు పాల్గొన్నారు.

### వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అదనపు కలెక్టర్

**సూర్య - కథలాపూర్**



మండలంలోని భూషణ్ రావు పేట, ఊటుపల్లి గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ రాబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించాలని,దళారులను నమ్మి మోస పోవద్దని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిసివో సత్యనారాయణ, సివిల్ సప్లై డి ఎం హతిరాం, అడప్షన్ అధికారి వేణుమాధవ్, ఫాక్స్ కార్యదర్శి అరుణ్, రైతులు సిబ్బంది తదితరులు ఉన్నారు.



### పార్లమెంట్ ఎన్నికల జాతీయ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా శ్రీధర్ బాబు

#### -సన్మానం చేసిన రామగిరి కాంగ్రెస్ నేతలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమితులైన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను రామగిరి కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, మంథని అసెంబ్లీ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, ఎంపీటీసీ కొప్పుల గణపతి, ఆరెల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.



### కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో వేసవి కాలం సందర్భంగా ఏప్రిల్ ఒకటో తేదీ అన్ని రంగాల కాంట్రాక్టు కార్మికులకు పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఆర్జీ-3 సివిల్ విభాగంలో మీటింగ్ నిర్వహించిన సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ మార్చి నెలలోనే వేసవి కాలం ఉధృతంగా ఉన్నదని, ఇప్పటికే 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటి ఉన్నందున కాంట్రాక్టు కార్మికులు పనుల వద్ద వేసవి తాపానికి తాళలేక చాలా ఇబ్బందులకు గురి అవడమే కాకుండా అనారోగ్యాలకు పాలవుతున్నారని అన్నారు. దీనివల్ల కార్మికులు విధులకు హాజరు కావడం కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, ఇట్టి విషయమును సింగరేణి వ్యాప్తంగా ఇప్పటికే అన్ని విభాగాల అధికారులకు, జిఎంలకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ వేసవి సందర్భంగా ఉచితంగా కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడమే కాకుండా ప్రైవేట్ సెక్యూర్ గార్డులకు పని స్థలాల్లో షెల్టర్స్, నీటి సౌకర్యం కల్పించాలని కోరారు. ఏప్రిల్ 01 తేదీ నుండి ఉదయం 6.00 గంటల నుంచి మధ్యాహ్నం 01.00 వరకు మాత్రమే పనులు నిర్వహించే విధంగా కింది అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదయ్య, వెంకటేష్, రమేష్, శ్రీనివాస్, బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రానికి చెందిన కల్లెపల్లి సావిత్రమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న కీర్తిశేషులు పల్లె బక్క స్వామి గౌడ్ జ్ఞాపకార్థం వారి కుమారుడు, కోడలు పల్లె లవ కుమార్ గౌడ్ విజయలక్ష్మి గురువారం మృతురాలి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేసి వారి సహృదయాన్ని చాటుకున్నారు.



# బిజెపి బలోపేతానికి సూక్ష్మ విరాళాలు అందించండి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

బిజెపి పార్టీ బలోపేతానికి అభిమానులు, ప్రజలు సూక్ష్మ విరాళాలను అందించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలో బిజెపి సూక్ష్మ విరాళ ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయి జయంతి సందర్భంగా పార్టీ జాతీయ నాయకత్వం ప్రత్యేక సూక్ష్మ విరాళ ప్రచారం ప్రారంభించిందని అన్నారు. పార్టీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, సానుభూతిపరులు, దాతలు రూ.5, రూ. 50, రూ. 100, రూ. 500, రూ.1000 లను సహకార ఎంపికల నుండి ఎంచుకోవచ్చున్నారు.



ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని, ఈ సూక్ష్మ విరాళాల ప్రచారం ద్వారా కార్యకర్తలు మిలియన్ల మంది వ్యక్తితో కనెక్ట్ అవుతారని అన్నారు. నమో యాప్ లోని డొనేషన్ మాడ్యూల్ ద్వారా విరాళాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. ప్రజలందరూ ఇందులో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు, మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, కౌన్సిలర్ పైళ్ళ వెంకట రెడ్డి, బిజెపి ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు రావుల వేణు, జీడి మల్లేష్, రామిడి ఆది రెడ్డి, తిరుపతి రెడ్డి, భూపతి ప్రవీణ్, మోడెం రవి, యాంసాని శశిధర్, గంగిశెట్టి ప్రభాకర్, తూర్పాటి రాజు, కక్కెర్ల రేణుక, తాళ్లపల్లి దేవేంద్ర, గుర్రం సంతోష్, తూర్పాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కూలికి ఎల్వోసీ అందచేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఓల్డ్ ఇస్పేట్ గ్రామానికి చెందిన నిరుపేద కూలి అయిన బొచ్చు రఘు కి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రూ.2 లక్షల ఎల్వోసీ ని మంజూరు చేశారు. బొచ్చు రఘు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడు తున్నాడని యూత్ కాంగ్రెస్ నాయకులు బెజ్జాల లక్ష్మణ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలియ జేయగా వెంటనే స్పందించి మంజూరు చేసి హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్ వారికి అందజేయడం జరిగింది. అందుకు గాను వారి కుటుంబ సభ్యులు మంత్రి శ్రీధర్ బాబు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.



# సెక్రెడ్ హార్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**

గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని అలనాడు యేసు ప్రభువు పొందిన శిలువ పాటులను స్మరించుకుంటూ స్థానిక సెక్రెడ్ హార్ట్ చర్చి లో ఏసుక్రీస్తు పొందిన శ్రమలను స్వరింపచేస్తూ ఆయన వేషధారణతో నాటక రూపాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా సెక్రెడ్ హార్ట్ చర్చి ఫాదర్ గాలి రాయప్ప రెడ్డి, సెయింట్ కేర్ పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ డొమినిక్, ఫాదర్ రాజశేఖర్ పాల్గొని దేవుని వాక్యములను చదివి వినిపించారు. శిలువ ర్యాలీ చర్చి సమీపంలో జరుగగా వివిధ ప్రాంతాల నుంచి క్రైస్తవులు, వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని నాటక ప్రదర్శనను తిలకించారు. ఇంకా ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు గాలి ప్రిన్సెస్, ఎం.జోజి, ఎం.గ్రాబ్రియల్, కె.ప్రభుదాస్, హరి ప్రసాద్, ఉదయ్ కిరణ్, విద్యాసాగర్, జాన్, అనురాజ్, డి.శ్రీనివాస్, థెరిస్సా, జ్యోతివాణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబును ఘనంగా సత్కరించిన మున్నూరు కాపు సంఘం మహాసభ నాయకులు

**సూర్య, మంథని**

తెలంగాణ ప్రదేశ్కాంగ్రెస్కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా నియమితులైన రాష్ట్ర ఐ.టి. శాఖా మంత్రి , మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబును ము న్నూరు కాపు సంఘం మహాసభ నాయ కులు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు హైదరా బాద్ లోని ఆదర్శ్ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జాతీయ మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా నియమి తులైన శ్రీధర్ బాబుకు నాయకులు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం నుండి మొదలు కొని నేటి వరకు మున్నూరు కాపు కుల సోదరుల అభివృద్ధి కోసం అసెంబ్లీలో చర్చించి, ఆతర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మున్నూరు కాపు కార్పొరేషన్ కోసం మ్యానిఫెస్టోలో చేర్చి, ఇటీవల మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు వరకు కీలక పాత్ర పోషించిన శ్రీధర్ బాబు గారికి మరొక్క మారు ధన్య వాదాలు తెలిపి,రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం కూడా ప్రజలు మెచ్చే మ్యానిఫెస్టో ను శ్రీధర్ బాబు గారు రూపకల్పన చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మున్నూరు కాపు సంఘం మహాసభ అధ్యక్షులు గడ్డి రాజశేఖర్ ,పెద్దపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం మహాసభ కన్వీనర్ ఇనుముల సతీష్, భూపాలపల్లి జిల్లా మున్నూరు కాపు సంఘం నాయకులు తుల్సేగారి తిరుపతి పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా రెండో రోజు రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్‌పూర్ మండల కేంద్రంలో రెండో రోజు రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పుట్టకు పాలు పోసే కార్యక్రమం తో పాటు ...జోగు తిరగడం కార్యక్రమాలు నిర్వహించారు. గత సంప్రదాయ పద్ధతులను అనుసరిస్తూ ఈ కార్యక్రమాలను గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. డోలు వాయి ద్యాలు, పంబాల వారి కమతిక్ డప్పుల చప్పుళ్ళ ...మధ్య గౌడ కుల దైవమైన రేణుక ఎల్లమ్మ ఉత్సవ విగ్రహం తో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఉత్సవ వేడుకల్లో గౌడ కుల బంధువులతో పాటు వివిధ వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణం

**సూర్య, సిరిసిల్ల టౌన్**

రైతు సంక్షోభానికి గత ప్రభుత్వమే కారణమని, కమిషన్ల కోసం కూలిపోయే కాళేశ్వరం లాంటి కట్టడాలను కట్టి కప్పి పుచ్చుకోవడం బిఆర్ఎస్ నాయ కులకు అలవాటుగా మారిపోయిందని సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ రాష్ట్ర నాయకులు గడ్డం నరసయ్య ఎస్సీ సెల్ నాయకులు ఆకునూరి బాలరాజు లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిరిసిల్ల పర్యటనలో ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడిన తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ,ఏనాడు కౌలు రైతుల గురించి మాట్లాడని మాజీ మంత్రి కేటీఆర్ నిన్నటి రోజున కౌలు రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని,ఎన్నికల కోడ్ వల్ల జాప్యం జరుగుతుందని అన్నారు.కమిషన్ల కోసం కూలిపోయే కాళేశ్వరం లాంటి కట్టడాలను కట్టి కప్పిపుచ్చుకోవడం బిఆర్ఎస్ నాయకులకు అలవాటుగా మారిపోయిందని అన్నారు.ఎప్పుడు గుర్తుకు రాని రైతులు ఇప్పుడు గుర్తుకు వచ్చారంటే శోచనీయమని,సిరిసిల్లలో కొన్ని ప్రైవేట్ పంక్షన్లకు వచ్చిన కేటీఆర్ రైతులు ఏమైనా అనుకుంటారనే వారిని పరామర్శించడం జరిగిందే ఏ తప్పు వారిపై ప్రేమతో కాదని అన్నారు.రైతులను పట్టించుకోక, కాల్వలు పూర్తి చేయక నీళ్ళు తేని మీరు మాట్లాడం సిగ్గుచేటని,గత ప్రభుత్వంలో మీరు చేసిన మోసాలు, దోపిడీ వల్లనే రైతులకు ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అన్నదాతలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లిస్తుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్,వైద్య శివప్రసాద్,వెలుముల తిరుపతి రెడ్డి,మ్యాన ప్రసాద్,గడ్డం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండారం లో నేటి నుంచి బొడ్రాయి ప్రతిష్టాపన

**- పలువురి దాతల సహకారంతో... - ఏప్రిల్ 4 వ తేదీ వరకు ఉత్సవాలు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్టా పనకు సర్వం సిద్ధమైంది. భూలక్ష్మి, శ్రీలక్ష్మి సహిత గ్రామశిలా ( బొడ్రాయి) ముత్యాల, మధున పోచమ్మ ల విగ్రహాల ప్రతిష్టాపన, పోచమ్మ కొలువు ఉత్సవాలు నేటి ( శనివారం) నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ఆర్ల ఎల్లయ్య భూమిని విరాళంగా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పిడుగు శంకర్ బొడ్రాయి విగ్రహాలను, మాజీ సర్పంచ్ ఆకులఏమచ్చు గట్టయ్య టైల్స్ ను, తాజా మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు బొడ్రాయి గద్దె చుట్టూ ఐరన్ ఫెన్సింగ్, జంగిలి పోషాలు, గండి శ్రీనివాసులు పోచమ్మ విగ్రహాలు విరాళంగా ఇచ్చారు. గ్రామస్తులు తమకు తోచిన విధంగా విరాళాలు ఇచ్చారు. 30వ తేదీన విగ్రహాల ఊరేగింపు, 31 న సామూహిక కుంకుమ పూజ, అన్నదానం, 1 వ తేదీ న విగ్రహాల ప్రతిష్టాపన, 3న పోచమ్మ బోనాల , 4న బలి కార్యక్రమం జరుగుతుందని గ్రామ ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.



# బేగంపేట గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో వీధి కుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. పార్వా వైరస్ లక్షణాలతో వీధి కుక్కలు సంచరిస్తుండటంతో గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కుక్కల శరీరంపై జుట్టు రాలి రక్తపు విరేచనాల కారణంగా భరించలేని దుర్వాసన తో వీధి కుక్కలు తిరుగుతున్నాయని, వీటిని నియంత్రణ దిశగా చర్యలు చేపట్టాలని అధికారులను యూత్ కాంగ్రెస్ నాయకులు దాసరి శివ కోరారు.

# మాలకుంటలో చేపలు మృతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని తుర్కల మద్దికుంట మాల కుంట చెరువు లో గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో క్రిమి సంహారక మందులు కలపడంతో సుమారు రెండు లక్షల విలువైన చేపలు మృతి చెందినట్లు ముదిరాజ్ కులస్థులు ఆరోపించారు. ఈ సంఘటన పై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. క్రిమిసంహారక మందులు కలిపి న వారి ని గుర్తించి కేసులు నమోదు చేయాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి కనకట్ల స్వామి, డైరెక్టర్ లు ఐలయ్య, శంకరయ్య, ముత్యాల భూమయ్య, తిరుపతి, పోలుదాసు రవి, కలవేనా చంద్రమౌళి లు ఉన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

**సూర్య, వీణవంక**

పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పలువురిని అరెస్టు చేసిన సంఘటన వీణవంక మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.... వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో ఎల్మాటి ఆదిరెడ్డి ఇంటిలో కొంతమంది కలిసి పేకాట ఆడుతున్నారనే ఖచ్చితమైన సమాచారంతో ఎస్ఐ టి. తిరుపతి తన సిబ్బందితో కలిసి ఆదిరెడ్డి ఇంటిపై రైడ్ చేసి ఇంటిలో పేకాట ఆడుతున్న ఆదిరెడ్డి తో పాటు కామెడీ ప్రభాకర్ రెడ్డి, రేకుల చంద్రారెడ్డి, మాడ నరసింహారెడ్డి, గాలి రాజిరెడ్డి, సింగరేణి లక్ష్మయ్య, బండ రవీందర్ రెడ్డి, మాడ సంపత్ రెడ్డి లను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుండి 11930 రూపాయలను స్వాధీనం చేసుకొని అనంతరం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకోవడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.